


# ప్రజాజ్యోతి
## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 19 | మే | 2024 | పేజీలు : 5


## ఎన్ఓఎస్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

### ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్



**భద్రాచలం, 18 మే, ప్రజాజ్యోతి:**

2024 -25 విద్యా సంవత్సరం నకు గాను విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు గాను జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం (ఎన్ఓఎస్) ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 31 వరకు overses.tribal.gov.in అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు

# పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలి
- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా చూడాలి
- తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి..
- టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 18, ప్రజాజ్యోతి**

జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీజి పీ ఎస్ సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు సీపీలు, ఎస్పీలు డీసీపీలతో టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు,

మిగతా 2 లో..

## స్పెషల్ సబ్ జైల్‌ను తనిఖీ చేసిన డిస్ట్రిక్ట్ జడ్జి వసంత్ పాటిల్



**భద్రాచలం, మే 18, ప్రజాజ్యోతి:**

భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, కొత్తగూడెం, చైర్మన్ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ) శ్రీ వసంత్ పాటిల్ శని వారం తనిఖీ చేసారు. ఈ తనిఖీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరా బాద్ వారి ఆదేశాల మేరకు చేస నట్లు తెలిపారు. జైలు యొక్క పరిన రాలు, బెరకులకు ఉన్న వసతి, భోజ నం సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ లాయర్ ని పెట్టుకునే సౌకర్యం గురించి వివరించారు. జిల్లా జడ్జి తో పాటు స్థానిక భద్రా చలం కోర్టు కి ఇంచార్జి ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ కె. సూరిరెడ్డి ఉన్నారు, ఖైదీలకి ఉన్న వసతి వెసులుబాటు ను జైలర్ ఉపేందర్ చక్కగా వివరించారు.



## పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల


**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 18, ప్రజాజ్యోతి**

వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏఆర్వో లు, నోడల్ ఆఫీసర్లు మరియు తాసిల్దార్లతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న, కౌంటింగ్ జూన్ 5న ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 55 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె తెలిపారు. 76 మంది పివోలు, 76 మంది ఏపీవోలు, 160 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ విధులకు సిబ్బందిని నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 40,106 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 22,590 మంది పురుషులు, 17516 మంది మహిళలు ఉన్నారన్నారు. 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 5ఎంసిసి బృందాలు ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీ బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో

2లో ▶

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు





(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పలు జాగ్రత్తలపై అధికారులకు టీజి పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ సందర్భంగా సెల్ ఫోన్ లను, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కు 21 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 8875 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు కన్ఫ్యూజ్ కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్ష కేంద్రంలోకి పంపించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. జూన్ 9న 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వం-కు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలని, నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 22న హైదరాబాద్లో బయోమెట్రిక్ పోలీస్ ఆఫీసర్లు, పోలీస్ నోడల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. టి జి పి ఎస్ సి నిబంధనలకు అనుగుణంగా పరీక్ష జరిగేలా చూడాలని తెలిపారు. దివ్యాంగులు అంద అభ్యర్థులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజుతో కలిసి ఐడిఓసి కార్యాలయంలో ఉన్న స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, జిల్లా పరిపాలనాధికారి గన్య పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

(మొదటి పేజీ తరువాయి)



ఉంటుందని, రిసెప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. అనంతరం ఆర్డీవోలు, తాసిల్దార్లతో పెండింగ్ లో ఉన్న ధరణి, మీసేవ, ప్రజావాణి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో దరఖాస్తులు అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంలో విద్యార్థులు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న కుల, ఆదాయ తదితర దరఖాస్తులు అన్ని సత్వరమే పరిష్కరించాలని విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నిటిని పరిష్కారానికి సత్వరమైన చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తిరిగి ప్రారంభించడానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మత్తుల పనులన్నీ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, ఎన్నికల సూపరిడెంట్ దార ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్, నోడల్ ఆఫీసర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులందరూ తీన్మార్ మల్లన్నను గెలిపించాలి


**బూర్గంపహాడ్, మే 18, ప్రజాజ్యోతి**



చదువుకున్న విద్యావంతులందరూ నిరుద్యోగులు ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ప్రముఖ అడ్వకేట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు భజన సతీష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రశ్నించే గొంతుక చట్టసభల్లో ఉంటే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. . విద్యావంతులు ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఓటర్లందరూ ఐక్యతను చాటుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజ లకు చేరవేయాలని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందించేందుకు ప్రతి కాం గ్రెస్ కార్యకర్త సైనికులల పనిచేయాలని కోరారు. గత ప్రభుత్వాన్ని గద్దె దిం చేందుకు అలుపెరగని పోరాటం చేసిన వారిలో తీన్మార్ మల్లన్న ఒకరని కొనియాడారు. ఆయన గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలియజేశారు.

## పట్టభద్రుల ప్రత్యేక సమావేశాన్ని జయప్రదం చేయండి

**ఇల్లందు, మే 18, ప్రజాజ్యోతి:**



ఈనెల 27న జరగనున్న ఖమ్మం-నల్గొండ-వరంగల్ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే కోరం కన కయ్య ఆధ్వర్యంలో జరగనున్న ప్రత్యేక సమా వేశాన్ని జయప్రదం చేయాలని ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ కోరారు. శనివారం స్థానిక విలేకరులతోమాట్లా డుతూ ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ మువ్వా విజయ్ బాబు హాజరుకానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

**టేకులపల్లి, మే 18, ప్రజాజ్యోతి:**

ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం, భారత కార్మికుల సామాఖ్యా జిల్లా కమిటీల పిలుపులో భాగంగా శనివారం ఎంపీడివో కు వినతి పత్రం అందజేశారు. ఐఎఫ్టియు నాయకులు డి. ప్రసాద్, ప్రజల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ రాంచందర్ లు మాట్లాడుతూ ఉపాది హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ. 750 చెల్లించాలని, పనిముట్లను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని కోరారు. గత నెల రోజుల నుండి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వారి అకౌంట్లో డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, నాయకులు కోడం రాజు, జరుపుల లక్ష్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ పెంచటానికి కృషి చేయాలి

**మణుగూరు, మే 18, ప్రజాజ్యోతి**



హైదారాబాద్ డా.బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ లోని మంత్రి వర్యులు . జూపల్లి.కృష్ణారావు కాబి న్ లో మర్యాద పూర్వకంగా తొలి యస్.సి. కార్పొరే షన్ చైర్మన్,మాదిగ జే. ఏ. సి.వ్యవస్థాపకులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. పిడమర్తి.రవి కలిసి మా ది గలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించటానికి కృషి చేయా లని,వినతి పత్రం అం దిం చి, కోరినారు. మంత్రి ని కలిసిన వారిలో మాదిగ రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్క లగడ్డ.చంద్రశేఖర్, మాదిగ జే. ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రచాఓర కార్యదర్శి సిద్దె ల.తిరుమలరావు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 18, ప్రజాజ్యోతి:**

శనివారం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, డిఆర్డిఓ, డిసిఓ, డిడి ట్రైబల్ వెల్ఫేర్, సీఈవో జడ్పీ, ఈఈ లు, డిఈ లు, ఏఈలు, మండల నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ మున్సిపల్ కమిషనర్లతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల టెలి కాన్ఫిరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్న పాఠశాలల మరమ్మత్తులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మొత్తం 862 పాఠశాలలో మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో చేపడుతున్న మరమ్మత్తులు అన్ని నాణ్యత పాటించాలని అధి కారులను ఆదశించారు. అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపడుతున్న మరమ్మ త్తులన్నిటిని ఎంపీడీవోలు, ఎంఈఓ లు పర్యవేక్షించాలని ఆమె అన్నారు. వేసవి సెలవులు ముగిసి తిరిగి పాఠశాలలు ప్రారంభించే నాటికల్లా అన్ని పనులు పూర్తి కావాలని ఎంపీడీవో లను ఎం ఈ ఓ లను ఆమె ఆదేశించారు. మిగిలిన మంమ్మత్తుల పనులు అన్నిటికీ సోమవారం సాయంత్రంలోగా ఎస్టిమేషన్లను అందజేయాలని డి ఈ లు, ఏ ఈ లను ఆదేశించారు. జూన్ 12 పాఠశాలలో పునః ప్రారంభానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికా రుల ను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠ శాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్డివో విద్యా చందన విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించండి



**పాల్వంచ, మే 18, ప్రజాజ్యోతి:**

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలని బీజేపీ, టీడీపీ నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం పాల్వంచ వజ్ర హెూటల్ లో బీజేపీ, టీడీపీ నాయకులు కలిసి సంయుక్తంగా పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమిందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ద్వారా శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపై పోరాడే అవకాశం లభిస్తుందని, నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆయనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తానంటూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ మాయమాటలు చెప్పి, ఇచ్చిన హామీలను విస్మరించి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కాని ఓటర్లు వాళ్లను నమ్మే పరిస్థితి కనిపించట్లేదని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు లక్షల కోట్ల రూపాయల నిధులలను మంజూరు చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కల్యాణం లక్మిపతి మాటాడుతూ.. ప్రేమేందర్ రెడ్డి గెలుపు కొరకు బిజెపి, టిడిపి, నాయకులు సంయుక్తంగా, ఉమ్మడి కార్యాచరణ రూపొందించామని, క్షేత్రస్థాయిలో ప్రతి టిడిపి కార్యకర్త బీజేపీ నాయకులతో కలిసి ప్రేమేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం పార్లమెంట్ నాయ కులు వడ్లపూడి పూర్ణ చందర్ రావు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర కార్య దర్శి గడ్డం అధిబాబు, ఖమ్మం పార్లమెంట్ అధికార ప్రతినిధి కత్తి శ్రీనివాస రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు రపాక రమేష్, బీజేపీ నాయకులు భూక్య రవి నాయక్, కటికల రంజిత్, గంగపురి దుర్గాప్రసాద్, వల్లపు మురళి, వంశీ, టీడీపీ నాయకులు వై అప్పారావు, నాగేశ్వరరావు, నరేష్, చంద్ర రవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సింగరేణి ఇంజనీర్ కిరీటి మృతి పై సమగ్రవిచారణ జరిపించాలి

**మణుగూరు రూరల్, మే 18, ప్రజాజ్యోతి:**




సింగరేణి ఎస్ టి పి పి ఇంజనీర్ కిరీటి మృతి పై సమగ్ర విచారణ జరిపిం చాలని బాధ్యులపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సి ఎం ఓ ఏ ఐ) సింగరేణి శాఖ ఆధ్వర్యంలో శని వారం సాయంత్రం మణుగూరు ఏరి యా జిఎం దుర్గం రామచందర్ కి సం ఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ నాయకత్వంలో ఏరియా అధి కారులు సంతకాల సేకరణతో కూడి న వినతి పత్రాన్ని అందజేశారు. క్రమ మాంగ్గమున ఎండికి పంపాల్సిందిగా కోరారు. సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం సింగరేణి అధికారులు ఉద్యోగులు ఐ క్యంగా శ్రమించి నిర్దేశిత 70 మిలి యన్ టన్నుల బొగ్గు లక్ష్యాన్ని సాధిం చడంలో సింగరేణి ఎండి చొరవ అభినందనీయమని లక్ష్యసాధనలో శ్రమించిన అధికారులను ఉద్యోగులను అభినందించారని, అట్టి అభినందన సభలో సీనియర్లకు అన్ని విషయాలలో తగు అండదండలు ఉం టాయని ఎండి మనోధైర్యం ఇచ్చి నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితిలు అందుకు భిన్నంగా ఉన్నాయని అందుకు కిరీటి మృతి ఉదాహరణని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న అనగా 17వ తేదీ కిరీటి ఆత్మహ త్యకు పాల్పడ్డారని పని ఒత్తిడి విజిలెన్స్ అధికారుల వేధింపులే ప్రధాన కారణ మని సూసైడ్ నోట్లో తెలిపారని ఈ సంఘటనను అధికారుల సంఘముగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సరైన వసతులు లేకున్నా సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితులు అర్థం చేసుకోకుండా కొంతమంది అనాలోచిత చర్యల వలన అధికారులు మనోధర్యం దెబ్బ తింటోందని దీని ప్రభావం సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లపై కూడా పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఎండి శ్రీ ఎం బలరాం (ఐఆర్ఎస్) స్పందించి కిరీటి మృతి పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై తగు చర్యలు చేపట్టాలని సింగరేణి విజిలెన్స్ విభాగం లో దీర్ఘకాలికంగా తిష్ఠ వేసుకుని కూర్చున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని ఆయన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. కిరీటి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు, రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమస్యలకు చావు పరిష్కారం కాదని ఆయన హితవు పలికారు. అధికారులు ఎస్ టు జి ఎం డి శ్యామ్ సుందర్, ఎం నర్సి రెడ్డి, బి శ్రీనివాసచారి, వీరభద్రయ్య, దండమూడి రాంబాబు, రమణారెడ్డి, ఎండి మదా ర్ సాహెబ్, కోడి కృష్ణ మూర్తి, జి నాగేశ్వరరావు, వెంకట్రావు, రాజశ్వరరావు, కళ్యాణ్ రామ్ అని గనులు డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల జీతాలను యాజమాన్యమే బ్యాంక్ ఖాతాలో జమ చేయాలి

**మణుగూరు రూరల్, మే 18, ప్రజాజ్యోతి:**



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు, ఎస్ఎంఎస్ ప్లాంట్, ఉద్యానవన కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు, ప్రైవేటు కన్వీనెన్స్ వాహన డ్రైవర్లకు, ఓబి వర్కర్లకు ప్రతి నెల 7వ తేదీలోగా సింగరేణి యాజమాన్యమే కాస్త చొరవచూపి వారి వారి బ్యాంక్ ఖాతాలలో జీతభత్యాలు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సింగరేణి డైరెక్టర్ పా (పర్సనల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ వెల్ఫేర్) ఎన్ వి కే శ్రీనివాస్ 1కి, డైరెక్టర్ ఈ అండ్ ఎండి సత్యనారాయణ రావు కి, డైరెక్టర్ పిపిజి వెంకటేశ్వర రెడ్డి కి, జిఎం సివిల్ టి సూర్యనారాయణ కి, పర్చేజ్ అధికారులకు, సెంట్రల్ లేబర్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు నాయకులు ఏ మంగీలాల్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సివిల్, పర్చేజ్ టెండర్లకు సంబంధించి ఎక్కువ విభాగాలలో కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాల్సి ఉంది కానీ ఎక్కువమంది కాంట్రాక్టర్లు బిల్లులు కాలేదని మరొకటి కారణం చెబుతూ 15వ తేదీ నాటికి కూడా వేతనాలు చెల్లించదం లేదన్నారు. దీంతో కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కోల్ బెల్ట్ ప్రాంతాలలో మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు కార్మికుల ఆర్థిక లావాదేవీలు నడుస్తాయన్నది అందరికీ తెలిసిందే, ఈ సమస్యకు పరిష్కార మార్గంగా సింగరేణి యాజమాన్యమే కాస్త చొరవ చూపి ప్రతి నెల 7వ తేదీ కల్లా సంబంధిత కాంటాక్ట్ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో సింగరేణి యాజమాన్యమే నేరుగా జమ చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. వేతనాలు చెల్లింపులో ఎన్నో ఆధునిక పోకడలకు శ్రీకారం చుట్టిన సింగరేణి లో ఈ సమస్య అసాధ్యం ఏమీ కాదని కూడా గుర్తు చేస్తున్నామన్నారు. అలాగే తమ నెలవారి మొత్తం సంపాదన సిఎంపిఎఫ్, పెన్షన్ రికవరీ ఫోను నికర సంపాదనకు సంబంధించి బ్యాంక్ ఖాతాలో జమ వివరాలతో కూడిన జీతపు పే స్లిప్స్ సదరు కాంట్రాక్టర్లు ఎక్కువ శాతం కాంట్రాక్ట్ కార్మికులకు అందజేయదం లేదన్నారు. దయచేసి సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికీ ప్రతినెల ఏడవ తేదీ నాటికి జీతాలు చెల్లించే విధంగా మరియు విధిగా పే స్లిప్స్ (జీతపు చిట్టిలు)అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అలాగే ఈ క్రింది సమస్యలు కూడా పరిష్కరించాలని మనవి చేయుచున్నాము. సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికీ 2024 మార్చి 31వ తేదీ వరకు జమ వివరాలతో కూడిన సి ఎం పి ఎఫ్ పాస్ బుక్ లు అందజేయాలి ,విధులకు గైర్హాజరు పేరుతో యాజమాన్యం విధిస్తున్న అమానవీయ పెనాల్టీ సర్క్యులర్ ఎత్తివేయాలి ఈ కార్యక్రమంలో మంగీలాల్ తో పాటు ఉప్పల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభం

**బూర్గంపహాడ్, మే 18, ప్రజాజ్యోతి**



బూర్గంపాడు మండలం (సారపాక)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎంఎల్సి బరిలో మన కాంగ్రెస్ పార్టీ తరఫున తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను మనం గెలిపించుకోవాలని ఎన్నికల సమయం చాలా తక్కువగా ఉండటం వల్ల ప్రతి ఒక్కరు ఎక్కువ సమయం కష్టపడి పని చేయాలని ఈనెల 27న ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు. మన బూర్గంపాడు మండలంలో 2100 మంది పట్టభద్రులు ఉన్నారని ప్రతి ఒక్క ఓటరు లక్ష్యంగా చేసుకొని.. ఓటింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు పూర్తిగా అప్రమత్తంగా ఉంటూ వారితో ఓట్లు వేయించేల చూడాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు మండలంలో ఉన్న నాయకులు,కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధికమెజార్టీతోగెలిపించుకోవాలని కోరారు అనంతరం ఓటర్ల దగ్గరకి వెళ్లి తీన్మార్ మల్లన్నకు సీరియల్ నెంబర్ 2 వ నంబర్ పై మొదటి ప్రార్ధన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, ప్రశ్నించే గొంతును శాసనమండలికి పంపిద్దాం పట్టభద్రుల న్యాయమైన సమస్యలను పరిష్కరించుకొందాము... ఓటు వేయాలని కోరారు..

# టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 18, ప్రజాజ్యోతి**


ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజి గా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా, తాజా గా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్ కు బదులు టిజి గా మార్చాలని ఆదేశించారు. ఉదాహరణకు టీఎస్ఎన్పిడిసిఎల్ పేరును ఇక నుండి టిజిఎన్పిడిసిఎల్ గాను, టీఎస్ఆర్టీసీ పేరును టిజి ఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆమె సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్స్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆమె పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.



# ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**మణుగూరు రూరల్, మే 18, ప్రజాజ్యోతి**

విద్యావంతుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సేవా గుణం కలిగి ప్రజా ధారణ పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఏనుగుల రాకేష్ రెడ్డి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయడం జరుగుతుందని మణుగూరు సింగరేణి ఏరియా లోని పట్టభద్రుల ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాలెట్ పై ఉన్న సిరియల్ నెంబర్ 3 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగెల్లి తెలియ చేశారు. బిట్స్ ఫీలాని పూర్తి చెసి లక్షలాది రూపాయలు వేతనాన్ని కూడా వదులు కొని చట్ట సభల్లో నిరుద్యగులకు ఉద్యోగ అవకాశాలు సాధించడమే లక్ష్యంగా బరిలో నిలిచిన రాకేష్ రెడ్డి ని గెలిపించాలని అయన కోరారు. నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దేనెక్కిందని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కోసం నిరుద్యోగుల తరుపున ప్రశ్నించే గొంతుక గా రాకేష్ రెడ్డి నిలవడం జరుగుతుందని ఇప్పటికే ప్రభుత్వ పరిధిలో 2,67,316 ఉద్యోగ ఖాళీలు గుర్తించడం జరిగిందని దానితో పాటు కాంగ్రెస్ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీలు కూడా రాబట్టలంటే తప్పకుండా రాకేష్ రెడ్డి గెలిపించవలసిన అవసరం, అవశ్యకత ప్రతి గ్రాడ్యుయేట్ కు కు ఉందని తెలిపారు. అధికారంలో లేని సమయంలో కూడా బి అర్ యస్ పార్టీ పట్టభద్రుల ఎన్నికలలో గెలవడం జరిగిందని అధికారం తో సంబంధం లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో బి ఆర్ యస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలి పించాలని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం బి అర్ యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ పినపాక శాసన సభ్యులు రేగ కాంతారావు, పట్టభద్రుల యం ఎల్. సి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రచార సామాగ్రిని తీసుకున్నారు.




# ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, మే 18, ప్రజాజ్యోతి:**

ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం టేకులపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు, నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే తీన్మార్ మల్లన్న గెలవాలన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వార్థం కోసం గెలిపించుకున్న పట్టభద్రులకు అన్యాయం చేసి ఎమ్మెల్యే పదవి వస్తుందని, తన స్వలాభం కోసం ఎమ్మెల్సీకి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీ చేశాడని ఆరోపించారు. అలాంటి స్వార్ధపరుడిని గెలిపించుకున్న మనం నిజాయితీపరుడైన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి తీన్మార్ మల్లన్న కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడం కష్టపడే వారికి ఫలితం ఉంటుందనన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు భూక్య దేవానాయక్, జిల్లా నాయకులు కోరం సురేందర్, ఎంపీపీ భూక్య రాధ, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఇస్లావత్ రెడ్యానాయక్, భూక్య రవీందర్ సింగ్, భూక్య చంద్రకళ, ఎంపీటీసీ ఊకే రామకృష్ణ, బండ్ల శ్రీనివాస్, బోడ సరిత, సర్దార్, బన్సీలాల్, గణేష్, భూక్య సైదులు, మూడ్ సంజయ్, ధర్మ పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టేకులపల్లి, మే 18, ప్రజాజ్యోతి:**

అకాల వర్షం వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నాయని రాజు, టేకులపల్లి మండల కార్యదర్శి డి వీరబ్రహ్మాచారి డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ఆపార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు చేసిన వాగ్ధానాల్లో అమల్లో ఇంకా నేను మేఘాలు లెక్కపెడుతోందని ఆరోపించారు. ఆరు గ్యారెంటిల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనియెడల గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. రైతుల సమస్యలపై ఈనెల 23న టేకులపల్లి మండల కేంద్రంలో రైతులతో ర్యాలీ నిర్వహించి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు సమర్పిస్తామని ఇందులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు జరుపల సుందర్, పంతులు, లింగ తదితరులు పాల్గొన్నారు.



# చదువులో ఇద్దరూ సరస్వతీ పుత్రికలే

**- అక్కబాటలో చెల్లి**
**- తల్లి, తండ్రి తోడ్పాటుతో విద్యలో రాణిస్తున్న కాంపెల్లి సిస్టర్స్**
**- వైద్య వృత్తే కీలకమంటున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయి**



**పాల్వంచ, మే 18, ప్రజాజ్యోతి:**

చదువే పునాదిగా.. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నినాదాన్ని నిజం చేస్తూ.. చదువులో సరస్వతి పుత్రికలుగా రానించి, పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు పాల్వంచకు చెందిన కాంపెల్లి కనకేష్, సంధ్య దంపతుల గారాల పట్టీలు కాంపెల్లి తన్మయి, కిరణ్మయిలు. విద్యార్థికి ఆది గురువులు తల్లిదండ్రులు.. తల్లిదండ్రులు అందించే తోడ్పాటును తమ లక్ష్యానికి అనుకూలంగా మలుచుకొని విద్యాబుద్ధుల్లో అత్యుత్తమంగా రాణించడం విద్యార్థి లక్షణం. ఆ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కాంపెల్లి సిస్టర్స్. చదువులో నేటిమేటిగా రాణిస్తున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయి ల చదువుల ప్రస్తానాన్ని ఓసారి పరిశీలిస్తే.. కాంపెల్లి తన్మయి పటేల్ రెజినా కార్మిల్ కాన్వెంట్ పాల్వంచలో 10వ తరగతి చదివి 10/10 జిపిఏ, ఇంటర్మీడియట్ నాగోల్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో చదివి 1000 కి 974 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. అక్క బాటలో తన్మయి చెల్లి కిరణ్మయి పటేల్ చదువే మైలురాయిగా దూసుకుపోతోంది. కిరణ్మయి పటేల్ రెజీనా కార్మెల్ కాన్వెంట్ లో 10 వ తరగతి విద్యనభ్యసించి 10/10 గ్రేడ్ పొందింది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల బాచుపల్లి లో చదివి 1000 కి 973 మార్కులు సాధించింది. టీఎస్ ఎంసెట్ మెడికల్ విభాగంలో 278 ర్యాంకుతో వైద్య విద్యను అభ్యసించేందుకు సిద్ధమవుతోంది. విద్యలో టాపర్లుగా నిలుస్తున్న కాంపెల్లి సిస్టర్స్ ను పలువురు ఆదర్శంగా తీసుకుంటున్నారు. పాల్వంచ ప్రముఖుల నుండి ప్రశంసలు పొందడం గర్వకారణంగా ఉందని తన్మయి, కిరణ్మయిలు తెలిపారు. వైద్యవృత్తితో సామాజిక సేవే లక్ష్యంగా వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి: జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత





**బూర్గంపహాడ్, మే 18, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ కార్యాలయం నందు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీ కంచర్ల చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన జిల్లా జడ్పీ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూర్గంపాడు మండలం లోని పలు గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆమె అధికారులను ఆమె కోరారు, సీజనల్ వ్యాధుల నివారణ వర్షాకాలం ఏర్పడే వంటి కీలకమైన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలలో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె అన్నారు, దోమల నివారణకు ముందుగానే ఆయా ప్రాంతాలను గురించి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, దోమల అధికంగా ఉండే ప్రాంతాలలో శిబిరాలు పెట్టడం ఫాగింగ్ చేయడం మలేరియా బాల్స్ స్ప్రే చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు, పల్లెలలో ప్రతి గ్రామాల్లో పారిశుద్ధ్యం ఉండేలా చూడాలని చెప్పారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.